క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కోదూరు యూపీఎస్‌లో ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కోదూరు యూపీఎస్ హెచ్‌ఎం రాచకొండ ప్రభాకర్ అన్నారు. సోమవారం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి నుంచి విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రగతి పత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ దశరథ, ఉపాధ్యాయులు అశోక్, సాయిలు, రాము, మురళికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

దిశ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

అర్వపల్లి : దిశ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఇటీవల అంబేద్కర్–రాజ్యాంగ రచన అనే అంశంపై మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు సోమవారం మెడల్స్, షీల్డులను పంపిణీ చేశారు. అలాగే కొందరికి నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో దిశ సంస్థ మండల కన్వీనర్ దడిపల్లి వెంకట్, హెచ్‌ఎంలు జిల్లా ప్రసాద్, తబిత, శిరీన్, రెంటాల కరుణకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళం పగులగొట్టి.. రెండు తులాల బంగారం చోరీ

సూర్యాపేట క్రైం : గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి రెండు తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన ఘటన సోమవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక వీఆర్‌డీఆర్ థియేటర్ వెనుక ప్రాంతంలో నివాసముంటున్న ఎల్ఎస్ బేకరీ నిర్వాహకుడు శ్రీనివాస్‌రెడ్డి పనినిమిత్తం ఆదివారం హైదరాబాద్‌కు వెళ్లాడు. సోమవారం తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇంట్లోని తాళం పగులగొట్టి ఉంది. బీరువాలోని రెండు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. వెంటనే శ్రీనివాస్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు.

పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు



వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

సూర్యాపేట రూరల్ : ఇటీవల కురిసిన వర్షాలకు, ఈదురు గాలులకు జరిగిన పంట నష్టాన్ని సోమవారం మండల స్థాయి అధికారులు గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బాలెంల, ఎర్కారం, దాస్‌తండా, సోలిపేట, రామచంద్రాపురం గ్రామాల్లో వరి పంట, మామిడి, నిమ్మ పంటల నష్టాలను తహసీల్దార్ వెంకన్న, మండల వ్యవసాయ అధికారి జానిమియా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక అంచనా వేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆయేష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నెమ్మికల్ వాసికి సేవారత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న కృపాకర్

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన మనం ఫౌండేషన్ అధ్యక్షుడు గంపల కృపాకర్‌కు సేవారత్న అవార్డు లభించింది. విశ్వ జననీ ఫౌండేషన్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో వివిధ రంగాల్లో సమాజ హితం కోసం పని చేసిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డు వరించింది. ఈ మేరకు పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు అప్పారావు చేతుల మీదుగా కృపాకర్ సేవారత్న అవార్డు అందుకున్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

కోదాడరూరల్ : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. సోమవారం కోదాడ తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పీఏసీఎస్ చైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచి, వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, డీసీఓ శ్రీధర్, సివిల్ సప్లయ్ డీఎం రాంపతి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇందిర, పీఏసీఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు భవనాల కొరత

- అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్న జీపీ కార్యాలయాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, సిబ్బంది

నాగారం : గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు లేకపోవడంతో అధికారులు, పాలకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాగారం మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో నాగారం, వర్ధమానుకోట, పసునూర్, పస్తాల, ఈటూరు, డి.కొత్తపల్లి, ఫణిగిరి, మామిడిపల్లి, మాచిరెడ్డిపల్లిలు పాత గ్రామపంచాయతీలు కాగా, మరో ఐదు నాగారంబంగ్లా, పేరబోయినగూడెం, నర్సింహులగూడెం, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామ పంచాయతీలు కొత్తగా ఏర్పాటైనాయి. పాత వాటిలో పసునూర్ జీపీ భవనం శిథిలావస్థకు చేరింది. అలాగే కొత్తగా ఏర్పాటైన 5 జీపీలలో ఒక నాగారంబంగ్లా జీపీకి మాత్రమే నూతన భవనం మంజూరైంది. ఇది ప్రస్తుతం నిర్మాణం పూర్తయింది కానీ ప్రారంభం కాలేదు. నర్సింహులగూడెం జీపీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒక గదిలో కొనసాగుతుంది. కాగా మిగిలిన జీపీలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న నూతన ఐదు జీపీలలో మౌలిక వసతులు కరువయ్యాయి.



పసునూర్‌లో శిథిలావస్థకు చేరిన జీపీ కార్యాలయం

అరకొర వసతులతో ఇబ్బందులు..

మండలంలోని పలు జీపీలకు సొంత భవనాలు ఉన్నా అవి కూడా ఇరుకు గదులు ఉండటంతో పాటు పాతవి కావడంతో వర్షాకాలంలో కురుస్తున్నాయి. దీంతో విలువైన రికార్డులను భద్రపర్చడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సర్పంచ్‌లు, కార్యదర్శులు, పలు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు జీపీ కార్యాలయాల్లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నూతన జీపీలతో పాటు శిథిలావస్థలలో, ఇరుకు గదుల మధ్య నడుస్తున్న పాత జీపీలకు నూతన భవనాలు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.



శాంతినగర్‌లో అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయం

అద్దె భవనంతో ఇబ్బందులు



నూతనంగా ఏర్పాటయిన జీపీలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాలతో ఇబ్బందులు పడుతున్నాం. శాంతినగర్ జీపీ అద్దె భవనంలో కొనసాగుతుంది. ఇరుకు గది కావడంతో అధికారులు వచ్చినప్పుడు, గ్రామసభల నిర్వహణ సమయంలో ఇబ్బందికరంగా ఉంటుంది. ప్రభుత్వం నూతన జీపీలకు పక్కా భవనాలు మంజూరు చేయాలి.

– ఎస్‌కె.నాగుల్‌మీరా, సర్పంచ్, శాంతినగర్

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి శివకుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి కుమార్తె, కుమారుడి పేరుపై రూ.2లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. మృతుడి పిల్లలకు, వృద్ధాప్యంలో ఉన్న మృతుడి తల్లిదండ్రులకు గృహ నిర్మాణ పథకం కింద రెండు ఇళ్లులు మంజూరు చేస్తానని ప్రకటించారు. అలాగే గ్రామానికి చెందిన పుల్లగూర వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామానికి చెందిన చిప్పలపల్లి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన బాలగాని నారాయణ ఇటీవల తాటిచెట్టుపై నుంచి కిందపడి కాళ్లు విరగడంతో బాధితుడిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, చిప్పలపల్లి సోమయ్య, దోమల బాలమల్లు, చిప్పలపల్లి మల్లేష్, రాములు, ఎల్క సైదులు, అనంతుల సత్తయ్య, దేవరకొండ మురళి, రమేష్, పరశురాములు, మధు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మృతుడు బొబ్బలి శివకుమార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మద్దిరాల : బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. మంగళవారం గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించాలని, తుంగతుర్తిలో జరిగే ప్లీనరీకి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి



మద్దిరాల : పోలుమల్లలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మద్దిరాల : అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఎకరానికి రూ.30వేలు అందజేసి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలుమల్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు, ఎల్లు మహిపాల్‌రెడ్డి, స్వప్న, రైతులు మారం శంకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, శేరి జ్యోతి, ఎల్లు స్వరాజ్యం, రాము, సంజీత పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

అర్వపల్లి : వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50వేల చొప్పున చెల్లించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ వడగళ్లతో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారని చెప్పారు. నష్టం పరిహారం చెల్లించడంతోపాటు ఇళ్లు దెబ్బతిన్నవారికి కూడా సాయమందించాలని విజ్ఞప్తి చేశారు.

పోస్టుకార్డులతో జేపీఎస్‌ల నిరసన



నాగారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్యదర్శులు



తిరుమలగిరిలో పోస్టు కార్డులను పంపిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

నాగారం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీ(జేపీఎస్)లను రెగ్యులర్ చేయాలని కోరుతూ జేపీఎస్‌లు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు రాసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 నుంచి సమ్మెకు వెళుతున్నట్లు ప్రకటించారు. అనంతరం వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాలకు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు కొమ్ము అరుణ్, శోభన్, వీరేందర్, భవాని, శ్రీను, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పంచాయతీ కార్యదర్శులకు నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తయినా ఉద్యోగాలు రెగ్యులర్ చేయకపోవడంతో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డులను పంపుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజు, గణేష్, బాబులాల్, సరిత, రాధిక, నాగలక్ష్మి, మధూకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి



కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి : సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి అనుచరులు ప్రభుత్వ భూములు, గుట్టలు, చెరువులు కబ్జా చేస్తున్నారని, అక్రమార్కుల కబ్జా నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మథరెడ్డిలు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. పట్టణంలోని వజ్ర టౌన్ షిప్ పక్కన మంత్రి అనుచరుడు డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ మూసి కాలువ రోడ్డు భూమిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అంతకు ముందు అక్రమ నిర్మాణం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పగిళ్ల సుసింధర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్దాసు ఉపేందర్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీరు అక్బర్, పార్టీ మండల అధ్యక్షుడు వెన్న శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాల ఏర్పాటు



తిరుమలగిరిలో కంటి వైద్యశిబిరం ప్రారంభిస్తున్న కౌన్సిలర్ పత్తెపురం సరిత



నూతనకల్: కంటి పరీక్షలు నిర్వహించుకుంటున్న సర్పంచ్ పట్టేటి వినోదరాజు

తిరుమలగిరి : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వైద్యపరీక్షలు చేయించుకోవాలని తిరుమలగిరి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ పత్తెపురం సరిత, నాగార్జున కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, వైద్యాధికారిని మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, సంధ్యారాణి, ప్రవళిక, నర్సింహారెడ్డి, రమాదేవి, పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ, వార్డు ఆఫీసర్ వెంకన్న పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : కంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని అల్లునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లునూరు సర్పంచ్ పట్టేటి వినోదరాజు, ఉప సర్పంచ్ పాడేటి ప్రదీప్, మండల వైద్యాధికారి కీసర అశ్రీతారెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

అర్వపల్లి : వడగళ్ల బాధిత కుటుంబాలకు, రైతులకు అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య చెప్పారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలను, ఇళ్లను సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో సందర్శించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. వేల్పుచర్లలో ఇళ్లు కూలిన బాధితుడు సంపత్ ఆనంద్‌కు రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు కూర శంకర్, బంగారి రాజు, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, అంగోతు శ్రీనివాస్‌నాయక్, జిన్నె అశ్విన్, వేముల సత్తయ్య, సోమయ్య, సుభాష్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నాగారం : నర్సింహులగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల



అర్వపల్లి : ఉయ్యాలవాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ వీరప్రసాద్

నాగారం : గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. సోమవారం నర్సింహులగూడెం గ్రామంలో నాగారం గ్రామీణ ఆగ్రో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీఓ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ ధరావత్ గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, కూరం వెంకన్న, చిల్లర చంద్రమౌళి, తరాల ఆంజనేయులు, ఎఫ్‌పీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కొడవకంటి వెంకన్న, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతుల ఇబ్బందులను తీర్చడానికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ చెప్పారు. మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి కొత్తగా మంజూరైన సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఏపీఎం మల్లేష్, సీసీ సుధాకర్, ఉపసర్పంచ్ ఎస్. సుశీల, సత్తయ్య, కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్, పిట్టల నర్సయ్య, బోడ సైదులు, బోడ లింగయ్య, సైదులు, వార్డు సభ్యులు, రైతులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్.. పత్రాలు లేని వాహనాల సీజ్

చివ్వెంల : మండల పరిధిలోని కుడకుడ భాగ్యనగర్ కాలనీలో సోమవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగభూషణం మాట్లాడారు. గ్రామంలో అనుమానిత, కొత్త వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లోగాని, 100కి డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఎవరికైన ఇళ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో ఘర్షణలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇళ్లు తనిఖీ చేసి సరైన పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీఐలు సోమ్‌నారాయణ్ సింగ్, రాజశేఖర్, చివ్వెంల, పెన్‌పహాడ్, ఆత్మకూర్ (ఎస్), రూరల్ ఎస్ఐలు, 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.



కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న డీఎస్పీ, ఎస్ఐలు

కాంటాలు వేగవంతం చేయాలి



పెన్‌పహాడ్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ



నూతనకల్ : ఎర్రపహాడ్‌లోని కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్

పెన్‌పహాడ్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను వేగవంతం చేయాలని కో ఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. ధాన్యం కాంటాలు వేగవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఏఈఓ సంధ్య, సీఈఓ సోమ్లా, సిబ్బంది లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా..

నూతనకల్ : వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కాంటాలు నిర్వహించాలని తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్ కోరారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షానికి ధాన్యం రాసులు తడవకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

దురాజ్‌పల్లి : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని, లేదంటే 126 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల ఇవ్వాలని, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ మాట ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు అది అమలు కాలేదన్నారు. ప్రభుత్వ భూములను అధికార పార్టీ నాయకులు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ పేరుతో కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని వెలికి తీసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పార్టీ జిల్లా నాయకులు గొడలి నరసన్న, లక్ష్మన్న, పీఓడబ్ల్యూ అధ్యక్షురాలు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న పేదలు

బ్రిడ్జీల నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

మునగాల : మునగాల మండలంలోని గణపవరం వాగు, తాడువాయి గురప్ప వాగుపై నూతన బ్రిడ్జీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తాడువాయి వాగు వద్ద బ్రిడ్జి నిర్మించే ప్రాంతాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు పరిశీలించి మాట్లాడారు. వానకాలంలో గణపవరం, తాడువాయి వాగులు పొంగి ప్రజలు పడే ఇబ్బందుల విషయాన్ని తాము ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారని అన్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.7 కోట్లు, తాడువాయి గురప్ప వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.60 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, దొంగరి శ్రీనివాస్, తాడువాయి మాజీ సర్పంచ్‌లు లక్యానాయక్, జిల్లేపల్లి అరుణ, మల్లన్న యువసేన నాయకుడు సొంపంగు గోపి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చిర్ర శ్రీనివాస్, కోల ఆంజనేయులు, పేరల వెంకన్న, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో ఆనందంగా రంజాన్

భానుపురి : ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగను మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో ప్రతి ముస్లిం ఆనందంగా జరుపుకున్నారని మక్కా మసీద్ హల్క సదర్ యూసఫ్, మత పెద్దలు ఖదీర్, రహీంలు అన్నారు. ఆదివారం స్థానిక చర్చి కాంపౌండ్‌లో బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు తాహేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సారథ్యంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఉస్మాన్, జానీబాయ్, నయీమ్, ముజీబ్, షఫీ, ఫయాజ్, బాబా, మేరాజ్, జమీర్, రియాజ్, ఫసి, ఇమ్రాన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

తిరుమలగిరి : వెలిశాలలో శనివారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఆ తీగలు గ్రామంలోని శ్రీశైలంకు చెందిన గేదెకు తగలడంతో అది అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

అర్వపల్లి : మండల పరిధిలోని సూర్యానాయక్‌తండాలో పిడుగుపాటుతో కేలోతు రంగమ్మ మరణించడంతో సోమవారం మృతురాలి కుటుంబాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ పరామర్శించారు. అలాగే యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్యలు వేర్వేరుగా పరామర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ గుగులోతు మాణిక్యం, మాజీ సర్పంచ్ వల్లపు గంగయ్య, వల్లపు అంజియాదవ్, కేలోతు విజయ్‌నాయక్, కోటి ప్రసాద్, నరేష్, కిరణ్, సంపత్, మనోహర్ ఉన్నారు.

1నుంచి 7వరకు ఉత్సవాలు

దురాజ్‌పల్లి : ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా మే 1 నుంచి 7 వరకు నిర్వహించే మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు, అనుబంధ సంస్థల కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లావ్యాప్తంగా వాడవాడలా జెండాలు ఎగరవేసి మేడేను పండగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనంజయ నాయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రాము, చామల అశోక్ పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక

చిలుకూరు : పంచాయతీ కార్యదర్శుల సంఘం చిలుకూరు మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఆరె అశోక్‌వర్మ, ఉపాధ్యక్షురాలిగా సౌరిక, ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రవళిక, కోశాధికారిగా కవిత, మీడియా ప్రతినిధిగా రాము, గౌరవ సలహాదారుడిగా పూల శ్రీనులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్‌బాబు, కార్తీక్, నవీన్, ఆవినాష్‌రెడ్డి, అంజయ్య, సౌమ్య, ఆకాంక్ష, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.